


# మొగిలి ఘాట్ రోడుకు విద్యుత్ సౌకర్యం

- సీసీ కెమెరాలు ఏర్పాటు -రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయం అవసరం
-సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎస్పీ



చిత్తూరు,ఏప్రిల్ 9ప్రభాతవార్త: జిల్లాలో చిత్తూరు-బెంగళూరు రహదారిపై మొగిలి ఘాట్ రోడ్డు కు విద్యుత్ సౌకర్యం కల్పించి, సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడితో కలసి గురువారం జిల్లా సచివాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ తుషార్‌డూడి పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారుడు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు.యువతకు హెల్మెట్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జాతీయ రహదారులలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశా లలో దగ్గరలో ఉన్న ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, అందుబాటులో ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లా లోరోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రధానంగా ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు రెవెన్యూ శాఖల తో పాటు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు అవసరమైన పూర్తి సమాచారంను డిసిహెచ్ ఎస్, డిఎంహెచ్ఓ కలిసి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.చిత్తూరు జిల్లాలోని ఎన్.హెచ్140 రహదారి పరిధిలో ఉన్న అన్ని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి,బ్లాక్ స్పాట్స్ తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న ఈ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్లనుఅవసరమైన భద్రత చర్యలను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని, వీటిలో భద్రతా సూచికల ఏర్పాటు, సోలార్ బ్లింకర్లు, రోడ్ సైన్‌బోర్డులు, రోడ్ మార్కింగ్‌లు/పెయింటింగ్‌లు, మరియు తగినంత వెలుగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత

-జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యతని,మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందడుగు అనే పోస్టర్ ను జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ విడుదల చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

కోరారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని సూచించారు.ప్రజలు సులభంగా విరాళాలు అందించేం దుకు క్యూ ఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, అందరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.పేదలు, కార్మికులు, అవసరమైన ప్రతి ఒక్కరికీ తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ కార్యక్రమంను ప్రజలు విస్తృతంగా ఆదరించాలన్నారు. ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అనే లక్ష్యంతో కొనసాగు తున్న ఈ మహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది లబ్ధిదారులు లాభపడుతున్నారు. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో ప్రభు త్వం అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వ హిస్తున్నదని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ కార్యక్రమం ద్వారా ఆకలి సమస్యను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని, ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత

## అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలి

-తనిఖీల్లో కమిషనర్ మౌర్య

తిరుపతి,ఏప్రిల్ 9ప్రభాతవార్త: తిరుపతి నగరంలోని అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి లోపాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం భోజనం చేస్తున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చేవారికి నాణ్యమైన, పరిశుభ్రమైన



భోజనాన్ని అందించాలని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే తీసుకోవాలని సూచించారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు.

## విజన్ 2030 లక్ష్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో విజన్ 2030 అనే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా పక్కా ప్రణాళికతో శాస్త్రీయ పద్ధతులతో ముందుకు వెళ్లేందుకు ప్రస్తుతం ప్రారంభించిన యూనిట్ దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించడమే కాకుండా డేటా ఆధారిత ప్రణాళికతో వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యాలయ ప్రధాన ఉద్దేశమని నెలవల విజయశ్రీ తెలిపారు. విజన్ 2030 పేరుతో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సూళ్లూరుపేటను అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తులా పనిచేస్తానని చెప్పారు. ఇందులో స్వర్ణ సూళ్లూరుపేట లక్ష్యానికి ఈ విజన్ యాక్షన్ ప్లాన్ ఎంతో సహకారం అందిస్తుందని ఆమె తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను యూనిట్ ద్వారా డేటా ఆధారంగా ఖర్చు చేసేందుకు వీలవుతుందని ఆమె చెప్పారు. అనంతరం ఆమె యూనిట్ కార్యాలయంలో అధికారులు, యూనిట్ కార్యాలయ ఇన్‌ఛార్జ్‌లతో మాట్లాడి యూనిట్ పనితీరును గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఓ మురళీ తదితరులు పాల్గొన్నారు.



















# ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్సీ భరత్

**శాంతిపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం కాల రాస్తోందని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. గురువారం శాంతిపురంలో ఆయన నూతనంగా ఏర్పాటుచేసిన వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీ కైనా వారి వారి పార్టీలకు సంబంధించి కార్యక్రమాలు వారి కార్యకర్తలతో మాట్లాడుకునే సౌలభ్యం ఉంటుందని కానీ కుప్పం నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించుకోవడానికి కూడా ఆంక్షలు పెడుతున్నారని ఆరోపించారు .గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి కార్యక్రమాలకు వారు నిర్వహించే సభలు సమావేశాలకు ఇబ్బంది కలిగించలేదని పేర్కొన్నారు. కక్ష సాధింపులో భాగంగా వైసిపి వారు సభలు సమావేశాలు ఏర్పాటు చేయకుండా 30 యాక్ట్ పెట్టి ఆంక్షలు విధించడం భావ్యం



కాదన్నారు. గతంలో సేకరించిన చేసిన భూముల్లో అభివృద్ధి చేయక మరిన్ని భూములు సేకరించే ప్రయత్నిస్తుందని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్ఆర్సిపి కూడా సహకరిస్తుందని అలా అని రైతుల వద్ద బలవంతంగా భూములు తీసుకునేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదన్నారు. రెవిన్యూ, అధికారులను పోలీసులు అడ్డుపెట్టుకుని రైతులను బెదిరించడం సరికాదన్నారు. అలాగే పోలీస్ అధికారులు సివిల్ వ్యవహారాల లో ఎలా వస్తారని ప్రశ్నించారు. శాంతిపురం మండలం 121 పెద్దూరు వద్ద దాదాపు 120 ఎకరాల భూమిని అక్వైడ్ చేశారని ఇంతవరకు ఆ భూమిలో ఏ ఫ్యాక్టరీలు పెట్టారని ప్రశ్నించారు. మొదట అలాంటి భూముల్లో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసి తర్వాత మిగిలిన భూములకు రావాలని ఆయన పేర్కొన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది అన్నారు. వైసిపి పార్టీ రైతులకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కోదండ రెడ్డి ,దండపాణి ,ఏ. వి.జయరామ్, హేమంత్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి, పెద్దన్న ,విజయ్ కుమార్, భాస్కర్ ,మురుగేష్, సోమశేఖర్ రెడ్డి ,అశ్వత్ బాబు, రామచంద్ర తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయ భవన నిర్మాణ పనులు పరిశీలన

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



చిత్తూరు ఆర్టీసి బస్టాండ్ పక్కన జరుగుతున్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం నిర్మాణ పనులను పరిశీలించి తగిన సూచనలు చేసారు. పనులను వేగంగా చేపట్టాలని గుత్తేదారులకు సూచిస్తూ, నిర్మాణ పనుల్లో పురోగతిని ఎప్పటికప్పుడు రాష్ట్ర పార్టీకి నివేదించాలన్నారు.దేశం నాయకులు మోహన్‌రాజ్, సురేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**పలమనేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**



పలమనేరు పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో పోలీసులు గురువారం ముమ్మ రంగా వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఎస్ఐ లోకేష్‌రెడ్డి సిబ్బందితో వివిధ వాహనాలు తనిఖీ చేసి అక్రమ ం గా వెళుతున్న వాహనాలకు జరమా నాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పలమనేరు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పలమ నేరు డిఎస్పీ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. లైసెన్సు లేని వాహనాలు, హెల్మెట్ లేకుండా వాహనాల నడుపుతున్న వారు, మైనార్టీ తీరనివారు నడుపుతున్న వాహనాలు గుర్తించి జరిమా నాలు విధించినట్లు తెలిపారు. మైనార్టీ తీరకుండా వాహనాల నడిపితే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామనిహెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

## ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



**తిరుపతి,ఏప్రిల్ 9ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిరుపతిలో గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు కేకు కట్ చేసి విద్యార్థులకు, నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ఏఐసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ కంభంపాటి, తిరుపతి జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శివ బాలాజీ ,చిత్తూరు శివ శంకర్, ఎన్ఎస్‌యుఐ తిరుపతి నగర కార్యదర్శులు గౌతం, దీపక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల ఆకస్మిక దాడులు

### 115 ఖాళీ వంటగ్యాస్ సిలెండర్లు సీజ్

పలమనేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:



పలమనేరు పట్టణంలోని పత్రముని స్వామివీధిలో గల ఓ గోడౌన్‌లో అక్రమంగా నిల్వచేసిన 115 వంట గ్యాస్ సిలెండర్లను జిల్లా అధికారులు సీజ్ చేశారు. అక్రమ దారు లసై కేసులు నమోదు చేశారు. అందిన సమా చారం మేరకు జిల్లా రెవిన్యూ అధికారులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, శంకరన్ తమ సిబ్బందితో గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా దాడి చేశారు. ఇందులో వివిధ కంపెనీలకు చెందిన వంటగ్యాస్ ఖాళీ సిలెండర్లు ఉన్నట్లు గుర్తించారు. కొందరు వ్యాపారులు ఏజన్సీల నుండి వినియోగదారుల ద్వారా వంట గ్యాస్ సిలెండర్లు తెప్పించుకొని కమర్షియల్ సిలెండర్లకు, మినీ సిలెండర్లకు, వెల్డింగ్ సిలెండర్లకు ఫిల్ చేసి విక్రయిస్తున్నట్లు తేలింది. సీజ్ చేసిన సిలెండర్లు చిత్తూరు జెసి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమంగా వంటగ్యాస్ సిలెండర్లు నుండి వివిధ రకాల సిలెండర్లకు ఫిల్ చేసి విక్రయించడం నేరమని తెలిపారు.

## ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు: గ్రామోత్సవం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేక తలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు.ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో సిబ్బం ది, ఇంజినీరింగ్ విభాగం అధికారులు చక్కటి ప్రణాళిక రూపొం దించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాల మ్మ ముగ్గు'లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్దలతో ఉత్స వాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామ దేవ తగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యా లమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవే ర్చుకుంటున్నారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరపున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టె సాయి ప్రసాద్,సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, మాజీ సభ్యురాలు బి.రేణుకాదేవి ఆలయాల ఇన్‌ఛార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్స వం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

## మండుటెండలో ప్రజల ముంగిట ఎమ్మెల్యే అమర్

వి.కోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మీ ఊరికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి మండు టెండను సైతం లెక్కచేయక గ్రామాల్లో ప్రజల ముంగిటకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కారంకు హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నెర్నిపల్లి, బోడిగుట్టపల్లి పంచాయతీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పైపల్లిలో పార్టీ పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా రైతులు గ్రామంలో ఉన్న పద్నాలుగు ఎకరాల భూమి పట్టాల సమస్యను తెల పగా అప్పటికప్పుడు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం సాయి గార్డెన్ 2లో పర్యటించగా స్థానికులు నీటి సమస్య గురించి తెలిపారు. పరిష్కారంకు హామీ ఇచ్చారు. రామాపురంలో తెదేపా కార్యకర్తను పరామర్శించారు. మిట్టూరులో 11లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, రామాపురం - మిట్టూరు మధ్య 237లక్షలతో నిర్మించిన రోడ్డు, 18లక్షలతో బోడిగుట్ట పల్లి, 37లక్షలతో దొడ్డిపల్లి, 50లక్షలతో ఎర్రంపల్లిలో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంసి ఛైర్మన్ రాజన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు రాంబాబు, వేర్‌హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ రంగనాథ్, కార్పోరేషన్ డైరెక్టర్ గజే ంద్ర, నేతలు ఈశ్వర్‌గౌడ్, అక్మల్, ధీరజ్, శబరీష్, సతీష్, అమర్, జనార్ధనరెడ్డి, కోదండరెడ్డి, గౌస్‌పీర్, ఇక్బాల్ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలసిన ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల

**కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను గురువారం ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కుప్పం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతిపై మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పంలో సిఎం చంద్రబాబునాయుడు చొరవతో ఇప్పటికే 7203కోట్లతో ఏడు పరిశ్రమలు వచ్చాయన్నారు. వీటి ద్వారా సుమారు నలభైవే లమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి లోకేష్‌కు వివరించారు. అలాగే కుప్పంలో ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణం, కుప్పం పట్టణంలో పార్కు ఆధునీకరణ, గ్రామాల్లో సిసి, బిటి రోడ్ల నిర్మాణాల గురించి వివరించారు.సుమారు 3వేల కోట్ల రూపాయలతో ఏర్పాటయ్యే అత గ్రూప్ పరిశ్రమ కుప్పంలో స్థాపించేలా కృషి చేసినందుకు మంత్రి లోకేష్‌కు డాక్టర్ శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని పార్టీని మరింత విజయపథంలో నడిపించాలని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కు సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో వందశాతం గెలవాలి



**కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్థానాలు కూటమి అభ్యర్థులు గెలుచుకుని సిఎం చంద్రబాబునాయుడుకు కాను కగా అందించాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. గురువారం మండలంలోని మొట్లచేను గ్రామంలో జరిగిన పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కుప్పం ప్రాంత రైతుల కోసం సిఎం చంద్రబాబునాయుడు వేలకోట్లు ఖర్చు చేసి హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజలాలు తెచ్చారన్నారు. ప్రతి చెరువును నింపే చర్యలు చేపట్టారన్నారు. దీంతో పాటు సిఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, నేతలు విభూషణ్, మోహన్, తిరుపతి, మనోహర్‌లు పాల్గొన్నారు.

## నూలుకుంట ప్రాంతంలో ఒంటరి ఏనుగు

కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలంలోని నూలుకుంట ప్రాంతంలో ఒంటరి ఏనుగు సంచరిస్తోందని ఎఫ్ఆర్వో జయశంకర్, డిఆర్వో సమీర్ బాషా తెలిపారు. ఈ ఒంటరి ఏనుగు రామకుప్పం మండలం నుంచి కుప్పం మండలం వైపు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో రాత్రిపూట కొత్తపల్లి, గరిగచీనేపల్లి, నూలుకుంట తదితర ప్రాంతాల ప్రజ లు,రైతులుఅప్రమత్తంగాఉండాలనిసూచించారు.రాత్రిపూటఎవరూ పొలాల వైపు వెళ్లరాదని హెచ్చరించారు.

## నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

శాంతిపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో నీటి సంరక్షణ పనులు, నీటిభద్రత చేపట్టాలని ఎంపిడిఒ పిఆర్‌కుమార్ ఆదేశిం చారు. గురువారం మండల కార్యాలయంలో వంద రోజుల పాటు నీటిభద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 6వతేది నుంచి జూలై 14వతేది వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నీటి వినియోగదారుల సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఇలు భరత్, మనోజ్ఞ, ఎపిఒ రెడ్డెమ్మ, వెటర్నరీ డాక్టర్ ఆమని, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక మేలు - ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు

రామకుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ పం టలతో ప్రజల ఆరోగ్యంకు అధిక మేలు కలుగుతుందని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. గురువారం విజలాపురం లో రైతు సాధి కార సభ్యులతో జరిగిన స మావేశంలో ఆయన మాట్లా డారు. సిఎం చంద్ర బాబు నాయుడు వ్యవసాయ రం గంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారన్నారు. రైతులు పంచసూత్రాలను అమలు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పంటలకు తక్కువ నీటితోనే సాగు చేయడం జరుగుతుందన్నారు. ఎరువుల వాడకంను రైతులు తగ్గించాలన్నారు. అలాగే రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా చర్యలు చేపట్టా మన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. సమావేశంలో డిపిఎం అమృతవల్లి, అధికారులు పాల్గొన్నారు.

## దోభీఘాట్ నిర్మాణానికి భూమి పూజ

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

చిత్తూరుపట్టణంలోని 47వ వార్డు సంతపేటలో రజకుల సౌకర్యార్థం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న దోభీఘాట్‌కు బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పిఒసి ఇన్‌ఛార్జీ ఆరణి కవితభూమి పూజ నిర్వహించారు. గత 20 ఏళ్లుగా సంతపేట రజకులు సరైన దోభి ఘాట్ సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడేవవారని, పనికోసం మంగసముద్రం, తోటపాళ్యం వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి చిరకాల కోరికలను నేరవేర్చిందన్నారు. అలాగే జనసేననాయకులు రాజేష్ దోభీఘాట్ నిర్మాణానికి సహకరించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజకసంఘ సభ్యులు,జనసేన, కూటమి నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.

## వెంకటగిరి ఎస్ఐపై అట్రాసిటీకేసు నమోదు చేయాలి

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం తిరుపతిజిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద దళితులు భారీగా ఆందోళన చేపట్టారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ ఛైర్మన్‌ని కలసి జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో దళితులపై దాడులు, పోలీసు హింస విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంకటగిరి మండలం పాలకొండ సత్రం గ్రామానికిచెందిన దళితుడు జడవేమయ్యను మార్చి 24న సాయంత్రం 7.30 గంటల ప్రాంతంలో పోలీస్‌స్టేషన్‌కి ఫోన్ ద్వారా పిలిపించి, రాజకీయ పెత్తందారుల జోక్యంతో పోలీసులు కిరాతకంగా హింసించినట్లు తెలిపారు. అనంతరం ఆయనను వెంకటగిరి ప్రభుత్వాస్పత్రిలో చేర్పించి మెడికో లీగల్ కేసు నమోదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు బాధ్యులైన ఎస్ఐ పోలీసులపై ఎలాంటి కేసులు నమోదుచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెంకటగిరి పట్టణం 25వ వార్డు కాంపాళెం దళితవాడకు చెందిన చెంచుకుమార్‌ని 2024 సెప్టెంబరులో జరిగిన పోలేరమ్మ జాతర సందర్భంగా పీపాయి ఊదినందుకు 15 మంది పోలీసులు దారుణంగా కొట్టిన ఘటనను గుర్తు చేశారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న అన్ని అన్యాయాలపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు రమణయ్య, వి.చెంగయ్య, సెల్వరాజు, నందయ్య, హరిబాబు, రాజయ్య, రమణ, రవిరాజా పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## అంతర్జాతీయ షూటింగ్ బాల్‌లో సత్తాచాటిన నవీన్

**రామకుప్పం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



రామకుప్పం మండలంలోని వీర్నమల గ్రామంలోని జ్యోతి, శివలింగం దంపతుల కుమారుడు నవీన్ అంతర్జాతీయ షూటింగ్ బాల్ టోర్నీ లో సత్తా చాటాడు. నేపాల్ లో ఈనెల 7 నుంచి 9 వరకు జరిగిన షూటింగ్ బాల్ సిరీస్ ను కైవసం చేసుకున్నాడు. నవీన్ అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, కూటమి నేతల ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ సిరీస్ అవకాశంను సద్వినియోగం చేసుకున్నాడు. తనకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, కుప్పం నియోజకవర్గంలోని కూటమి నేతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు.

## రైతులకు యూరియా సరఫరా

**రామకుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



మండలంలోని బందార్లపల్లి పంచా యతీలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు గురువారం టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నేతలతో కలిసి యూరియా పంపిణీ చేశారు.యూరియా సమస్య ఉన్న ప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చొరవతో ప్రతి రైతుకు సబ్సిడీ ద్వారా అందిస్తోంది.రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేసేందుకు మక్కువ చూపా లన్నారు. వ్యవసాయానికి ఎరువులు వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షు డు శ్రీనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, నరేష్, బాలు సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రశేఖ ర్ రెడ్డి, చంద్రబాబు ,ఆనందప్ప, వెంకటరెడ్డి ,ఆనంద్, హరికృష్ణ, సచివాల య సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసికట్టుగా గ్రామాలు అభివృద్ధి చేసుకుందాం

**శాంతిపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి గ్రా మాల అభివృద్ధి కి కృషి చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ గిరి, రుద్రప్ప పేర్కొన్నారు. గురువారం కర్ల గట్ట పంచాయతీ సమన్వయ కమిటీ సమా వేశం నిర్వహించారు. వారు మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించి గ్రా మాల మౌలిక వసతులు కల్పించుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పంచాయతీలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభినయ్ కార్యక్రమం

**బైరెడ్డిపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభియాన్ కార్య క్రమ డాక్టర్ విజయచందర్ ఆధ్వర్యంలో మహతి ఫౌండేషన్ వారి సహకారంతో జరిగినది. డాక్టర్ విజయ చందర్ గర్భవ తులకు అవగా హన కల్పిస్తూ గర్భవ తులు ప్రతి నెల రక్త పరీక్షలు వైద్య పరీక్షలు చేయిం చుకుని రక్తహీ నత నివారణ కొరకు పోషకాహారం తింటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. ప్రమాదకర లక్షణములు ఉన్న గర్భవతుల సేవలు గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీఎడ్యుకేషన్ ఆఫీసర్ సావిత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకోవాలని తల్లిపాలు, నవజాత శిశు సం రక్షణ ,బాలింత సంరక్షణ కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత గురించి తెలిపారు. వడదెబ్బ నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని, సిహెచ్ఓ జయంతి, సూపర్ వైజర్లు రెడ్డమ్మ, మాధవ్ కుమార్( ఎం ఎల్ హెచ్ పి ఎస్)( ఏఎన్ఎంఎస్) ఆశలు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి

**గుడిపాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



గుడిపాల మండల కేంద్ర ఎంపిపి గోళ్ల హరిప్రసాద్ చౌదరి గురువారం చిత్తూరు పర్యటనకు విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును మర్యాదపూర్వకం గా కలసి ఘనంగా సత్కరించి తిరుమ లేశుని ప్రతిమను అందజేసారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచిం చినట్లు పేర్కొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన జిల్లాఎస్పీ

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



చిత్తూరుపట్టణం, శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ మహిళా కళాశాల స్నాతకోత్స వానికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన ఎమ్మెల్యే



**చిత్తూరురూరల్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

చిత్తూరు పర్యటనకు విచ్చేసిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కూటమి నాయకులతో మర్యాదపూర్వకంగా కలి సారు. గురువారం ఉదయం మాజీ ఎంపి దుర్గారామక్రిష్ణ నివాసానికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతికి ఎమ్మెల్యే గురజాల జగన మోహన్, జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టరు గురజాల చెన్నకేశవులనాయుడులు స్వాగతం పలుకుతూ దుశ్శాలువతో సత్కరించారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

పాకాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త




నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురు వారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన భారీ జాబ్ మేళాను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల సంకల్పమైన 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, ఇలాంటి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగాలు సాధించిన యువత తమ కుటుంబంతో పాటు చంద్రగిరి నియోజకవర్గానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 12 బహుళజాతి కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశాయి. మొత్తం 109 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్వీ రమేష్ కుమార్ ఏపిఎస్ఎస్‌డిసి అధికారి ఆరు లోకనాథం మాట్లాడుతూ నిరుద్యోగులకు సరైన వేదిక కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవరావు, తహసీల్దార్ సంతోష్ సాయి, ఎంఈఓ బాబ్జి, సీఐ చిన్న గోవిందు, జడ్పిటిసి పద్మజా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మాశిలామణి, టీడీపి నాయకులు నాగరాజు నాయుడు, జనసేన నాయకులు గురునాథ్, పీఆర్వో ఈశ్వరబాబు, కోఆర్డినేటర్ రమణమ్మ, వివిధ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు ఏపిఎస్ఎస్‌డిసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కులాల సమస్యను తీర్చాలని వినతి

**వడమాలపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



దళితవాడలల్లో నెలకొన్న సమస్యలు తీర్చాలని ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు రాష్ట్ర ఎస్సీ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌కి వినతిపత్రం అందించారు. గురువారం కమీషనర్‌ను కలిసిన నాయకులు వడమాలపేట మండలంలో వడమాలపేట దళితవాడ, వడమాలపేట(ఏఏడబ్ల్యు) వడ మాల దళితవాడ, పూడి ఎస్టీ కాలనీల్లో ఇంత వరకు శ్మశానం లేకరైల్వే స్థలాల్లో వేసుకుంటున్నారని, అదే విధంగా కాయంపేట దళితవాడ, ఓబీఆర్ కండ్రిగ(ఏఏడబ్ల్యు), వేమాపురం(ఏఏడబ్ల్యు), తిరుమణ్యం దళితవాడలో శ్మశనానికి దారిలేక ఇబ్బంది పడుతున్నారు. బందకింద(ఏఏడబ్ల్యు), ఓబీఆర్ కండ్రిగ(ఏఏడబ్ల్యు), ఓబీఆర్‌కండ్రిగ(ఏఏడబ్ల్యు)లో గ్రామానికి దారి ఏర్పాటుచేయాలని, ఎస్‌బీఆర్ పురం లెక్క దాఖలలో ఎత్తుగడ్డలో ఐదు వేల ఎకరాలు కలదు. దీనిని ఎస్సీ, ఎస్టీలకు పంచాలని, అదే విధంగా అంబేద్కర్ కాలనీ చెంచువారి ఎస్టీ కాలనీ, గ్రామాలను గ్యాప్ ఏరియా నుంచి రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్‌లో ఎక్కించాలని రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్‌కి వివరించారు. స్పందించిన కమీషనర్ తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నందయ్య, హరిబాబు, శ్రీనివాసులు, చెంచయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పతకాలతో ఎస్వీసీఈ విద్యార్థినుల మెరుపు

**తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త**




అనంతపురంలోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంత పురం నిర్వహించిన 15వ ఘన స్నాత కోత్సవంలో తిరుపతికి చెందిన శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ స్వర్ణ పతకాలు సాధించారు. ఈ విజయంతో కళాశాల ప్రతిష్ట మరింత పెరిగింది.ఏప్రిల్ 6న అనంతపురంలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు ప్రదానం చేశారు.ఈ గౌరవనీయ జాబితాలో ఎస్వీసీఈకి చెందిన ముగ్గురు విద్యార్థినులు చోటు దక్కించుకోవడం విశేషంగా నిలిచింది.స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థినులు ఉటుకూరు నవ్య - కంప్యూటర్ శాస్త్రం (సైబర్ భద్రత) విభాగంలో 87.11 శాతం మార్కులతో ప్రథమ స్థానం సాధించారు.పర్లపల్లి దీతీష రెడ్డి - సమాచార సాంకేతిక విభాగంలో 86.71 శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు.కొలవలి సోనిత - కంప్యూటర్ శాస్త్రం (డేటా సైన్స్) విభాగంలో 85.83 శాతం మార్కులతో స్వర్ణ పతకం సాధించారు. విద్యార్థినుల ఈ విజయంపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, ప్రోత్సాహక వాతావరణమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.విజేతలు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి స్తూ వారికి అభినం దనలు తెలియజేశారు.

## వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి విద్య, ఏప్రిల్ 9 ప్రభాత వార్త**



వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. తిమ్మినాయుడుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్‌గా నరేష్ రెడ్డి, డైరెక్టర్లుగా రాజశేఖర్ రెడ్డి, సంపూర్ణమ్మలు బాధ్యతలు స్వీకరించారు.నియోజకవర్గంలో ఉన్న ఏకైక సింగిల్ విండో తిమ్మినాయుడుపాలెంలోనే ఉందని ఎమ్మెల్యే తెలిపారు.పట్టణీకరణ ప్రభావంతో తిరుపతి పరిసరాల్లో వ్యవసాయ భూములు క్రమంగా తగ్గుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని వెల్లడించారు.నూతన పాలకవర్గం రైతులకు అండగా నిలిచి సహకార సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పాలకమండలి నిబద్ధతతో పనిచేసి రైతుల విశ్వాసం పొందాలని ఆకాంక్షి ంచారు. సింగిల్ విండో అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం తిమ్మినాయుడుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పనబాక లక్షి ్మ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జాతీయ సంస్కృత వర్సిటీ ఐదవ స్నాతకోత్సవం

**తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త**




తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఐదవ స్నాతకోత్సవం నేడు మహతి ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ డైరెక్టర్ ప్రొ. వి. కామకోటి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అదేవిధంగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్, విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ఎన్. గోపాలస్వామి పాల్గొననున్నారు.స్నాతకోత్సవం సందర్భంగా యూజీ, పీజీ, పీహెచ్‌డీ, డిప్లొమా, పీజీ డిప్లొమా తదితర కోర్సుల్లో ఉత్తీర్ణులైన 524 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు. అలాగే వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 31 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు, నగదు బహుమతులు అందజేయనున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందించడం ఆనందదాయకమని, సంస్కృత భాష అభివృద్ధికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## నేటి నుంచి స్విమ్స్ ఆధ్వర్యంలో

### ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాలు

**తిరుపతి హెల్త్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 10వ తేదీ శుక్రవారం నుండి తిరుపతి అర్బన్ ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ (పింక్ బస్) వైద్య శిబిరాలు ప్రారంభం కానున్నాయి. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ మరియు పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ అంజు డి ఆదె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాలు జరుగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని విలేజ్ హెల్త్ సెంటర్లలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందన్నారు. ఈ క్యాంపునకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తీసుకురావాల్సి ఉంటుంది. పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెహ్రూ నగర్ అర్బన్ పిహెచ్సీ పరిధిలో పింక్ బస్ క్యాంపులు తిరుపతి అర్బన్‌లో మొదటగా నెహ్రూ నగర్ అర్బన్ పిహెచ్సీ పరిధిలో పింక్ బస్ క్యాంపులు జరుగనున్నాయి. ఏప్రిల్ 10న ఐఎస్ మహల్ సచివాలయం, ఏప్రిల్ 13న చిన్న బజారు వీధి, ఏప్రిల్ 17న రాజన్న పార్కు, ఏప్రిల్ 21న గిరిపురం, ఏప్రిల్ 24న పద్మావతి పార్కు నందు నిర్వహించనున్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

### గాదంకి జడ్పీ హైస్కూల్‌కు వాటర్ కూలర్ వితరణ

### ఎన్ఎస్‌పిపిఎల్ జనరల్ మేనేజర్ కృష్ణారావు

**చంద్రగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**




నేటి విద్యార్థులే భావిభారత పౌరులని ఎన్ఎస్‌పిపిఎల్ జనరల్ మేనేజర్ కృష్ణారావు అన్నారు. గాదంకి టోల్ ప్లాజా సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురు వారం చిత్తూరు - మల్లవరం ప్రాజెక్ట్ "నేషనల్ హైవే ఇన్‌ఫ్రా ట్రస్ట్" సదరన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" (ఎన్‌హెచ్ఐటి ఎన్ఎస్‌పిపిఎల్) తరపున తమవంతు సహకారం అందించాలనే సామాజిక స్పృహతో వాటర్ కూలర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఐటి ఎన్ఎస్‌పిపిఎల్ వారి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన చల్లటి మంచినీటి అందించాలనే సత్సంకల్పంతో వాటర్ కూలర్ అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రతి విద్యార్థి ఉన్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించిన ఆయన వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాదంకి టోల్ ప్లాజా మేనేజర్ సెంథిల్ కుమార్, స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం రామకృష్ణ,

## దళితులపై అక్రమకేసులు ఎత్తివేయాలి : ఎమ్మెల్యే

**సత్యవేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

సత్యవేడు నియోజకవర్గంలో దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని, ఇల్లు లేని ఎస్సీలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని ఏపీ ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్‌ని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. గురువారం తిరుపతికి విచ్చేసిన ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్‌కి నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాళెం మండలాలతో పాటు మరి కొన్ని గ్రామాల్లో దళితులపై అక్రమకేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు ఎత్తివేసి దళితులకు న్యాయం చేసే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్సీలకు సూచించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే ఇల్లు లేని ఎస్సీలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడంతో పాటు ఎన్‌టీఆర్ గృహ కల్పన పథకం కింద పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీలకు శ్మశానం, రోడ్లు, తాగునీరు వంటిమౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు ఎస్సీ కమీషన్ చైర్మన్‌కి వినతిపత్రం అందజేశారు. తన వినతులకు ఎస్సీ కమీషన్ చైర్మన్ స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## మదనంబేడు వీఆర్‌వోపై చర్యలు తీసుకోవాలి - సీపీఎం

**సత్యవేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



సత్యవేడు మండల సమీపంలోని మదనంబేడు గిరిజనులపై వీఆర్‌వో వివక్ష చూపడం దారుణమని సీపీఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్‌లు విమర్శించారు. గురువారం సత్యవేడు నూతన తహసీల్దార్ శివప్రసాద్‌తో జనార్ధన్ మాట్లాడుతూ అత్యంత అట్టడుగు వర్గాలుగా ఉన్న గిరిజనులకు ఇంటిస్థలాలు లేక మదనంబేడు ప్రభుత్వ స్థలంలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. గత నెలలో జిల్లా కలెక్టర్‌కి 23 కుటుంబాల వారు అర్జీలు ఇచ్చినప్పటికీ ఈ అర్జీలపై స్థానిక వీఆర్‌వో విచారణకు వెళ్ళకుండానే తన నోటికి వచ్చినట్లు ఎండోర్స్‌మెంట్ రాసి ఇవ్వడం దారుణమన్నారు. వీఆర్‌వో గిరిజనపై వివక్ష పూరితంగా వ్యవహరిస్తూ వాళ్ల ఇంటి స్థలాలు అనర్హులుగా రాయడం దారుణమన్నారు. వారు వేసుకున్న గుడిసెలకు పాఠశాల స్థలానికి సంబంధం లేనప్పటికీ గిరిజనులు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని పాఠశాల స్థలంగా దాని సర్వే నెం.314ను నమోదు చేసి, మీరు పాఠశాల స్థలంలో గుడిసెలు వేసుకున్నారు. కాబట్టి మీకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి వీలు పడదని, ఆర్‌బీకే సచివాలయం హెల్త్ సెంటర్ అని రాసి ఎండోర్స్‌మెంట్ వీఆర్ఏ ద్వారా పంపడం దారుణమన్నారు. వీఆర్‌వో పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకుని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తహసీల్దార్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌కి నివేదిక పంపి గిరిజనులకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సర్వేయర్లు పంపి సమగ్ర రిపోర్టు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణయ్య, అనిల్, గిరిజనులు ఎల్లయ్య, వెంకటేష్, సుకన్య, జ్యోతి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మునస్వామి యాదవ్‌ని ఘనంగా సత్కరించిన టీడీపీ నేతలు

**కేవీబీ పురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



నూతన టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్‌ని తిమ్మసముద్రం టీడీపీ నేతలు ఘనంగా సత్కరించారు. కేవీబీ పురం మండల నూతన తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మునస్వామి యాదవ్‌ని టీడీపీ సీనియర్ నేత సర్పంచ్ దొరబాబు నాయుడు ఆధ్వర్యంలో తిమ్మసముద్రం టీడీపీ నేతలు భేటి అయ్యారు. అనంతరం మునస్వామి యాదవ్‌ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి దొరబాబునాయుడు నేతృత్వంలో అందరూ కలసి పనిచేయాలని మునస్వామి యాదవ్ సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బాబునాయుడు, బొర్రా శేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఆయకట్టు వైస్ చైర్మన్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన రాస్ ప్రధాన కార్యదర్శి

**తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త:**



అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకముగా కలవడమైనది. ఈ సందర్భముగా రాస్ అమలు చేయు వివిధ సేవా, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు విశాఖపట్నంలో రాస్ అమలు చేయాలని భావిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించి ప్రభుత్వ సహకారాన్ని కోరారు. ముఖ్యమంత్రి రాస్ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ విశాఖపట్నంలో చేపట్టబోయే కార్యక్రమాలకి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్వి.నాగరాజు పాల్గొన్నారు

## సమాజాభివృద్ధిలో సేవా భారతి సంస్థ సేవలు ప్రశంసనీయం

**విజయపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**




సమాజాభివృద్ధిలో సేవా భారతి సంస్థ సేవలు ప్రశంసనీయమని ఐటీఐ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లలితకుమారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సేవా భారతి సంస్థ వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యంరెడ్డి ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు సేవా భారతి లాంటి సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. సేవా సంస్థలు అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని భవిష్యత్‌లో వ్యక్తిగత అభివృద్ధితో పాటు సాంఘిక సేవా కార్యక్రమాల్లో సైతం విద్యార్థుల స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సంస్థ నిర్వాహకులు రఘునాథన్,సీతసుధాకర్‌రెడ్డి, వెంకమరాజు, మురళి, జ్యోతి, మునికృష్ణలు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

## పాకాలలో జనగణన శిక్షణ కార్యక్రమం

**పాకాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన గణనకు సంబంధించి ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జన గణన ప్రక్రియపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యసాయి, ఎంపీడీఓ ప్రసాద్ రావు పాల్గొన్నారు. జనగణన నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, గణాంకాల సేకరణలో ఖచ్చితత్వం, బాధ్యతలపై అధికారులు వివరించారు. ప్రతి గృహానికి వెళ్లి సరైన సమాచారం సేకరించడం ఎంతో కీలకమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి సరైన డేటా అందించి, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా నాగేంద్రబాబు బాధ్యతలు స్వీకరణ

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



పుత్తూరు ఎస్ఐగా నాగేంద్రబాబుగురువారం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పుత్తూరు పట్టణంలో రూరల్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జూదం, అక్రమ మద్యం, కోడి పందాలు, దొంగతనాలు, డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. స్థానిక పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐని ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## పక్షోత్సవం పోస్టర్లు ఎమ్మెల్యేచే ఆవిష్కరణ

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

పోషణ పక్షోత్సవం గురువారం నుంచి 23వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు నిర్వహించడం జరుగుతుందని, జీవితపు మొదటి ఆరు సంవత్సరాల లోపు పిల్లల మెదడను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలియజేశారు. గురువారం 8వ పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ పోస్టర్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన పిల్లల అభివృద్ధిని కాపాడుకుందాం స్క్రీన్‌ల నుంచి అనుబంధాలు ఆటల వైపు పయనిద్దాం, ప్యాక్ చేసిన జంక్‌ఫుడ్ వల్ల చాలా నష్టాలు ఉన్నాయని ఉజ్వల ఆంధ్రప్రదేశ్ కోసం ఆరోగ్యకరమైన ఆహార ఎంపిక చేసుకోవాలని తెలియజేశారు. పిల్లల మెదడు అభివృద్ధి తల్లి గర్భం నుంచి మొదలై మూడు సంవత్సరాల వయసు వరకు 80 శాతం ఉంటుందని ఈ ప్రారంభ సంవత్సరాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో సంధ్య, సూపర్‌వైజర్లు, పుత్తూరు, వడమాలపేట అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## గంగమ్మజాతరకు సహకరించండి

### -తుడ చైర్మన్‌కు ఆహ్వానపత్రిక అందజేసిన అలయ కమిటీ



**తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ తుడ చైర్మన్ సి.దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది.గురువారం ఉదయం దివాకర్ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్ , రాజరుద్రకిశోర్, చంద్రశేఖర్, లక్ష్మణరావు, బాలసుబ్రమణ్యం ,ఆలయ ఈఓ ఎ.జయకుమార్ కలసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.

## విద్యార్థుల్లో చైతన్యానికి శక్తి టీం అవగాహన

**తిరుపతి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక సూచనలు చేస్తూ, సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తత అవసరమని మహిళ శక్తిటీమ్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో శక్తి టీం పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎస్వీ వ్యవసాయ కళాశాల మూడవ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేకంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఎస్ఐ చి. సరస్వతి, ఈగల్ టీం సిబ్బంది ఎఎస్ఐ గిరిజ, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, దాని డౌన్‌లోడ్ విధానం గురించి తెలియజేసి, అత్యవసర సమయాల్లో దాని ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన 112, టోల్ ఫ్రీ నంబర్లను తెలియజేసి, ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ప్రజలతో మమేకమై పోలీసు సేవలు :ఎస్ఐ సుమతి

**తిరుచానూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలతో ప్రజలతో మమేకమై పోలీస్ సేవలందిస్తానని తిరుచానూరు ఎస్ఐ పి.సుమతి తెలిపారు. ప్రజల భద్రతకు ముఖ్యంగా మహిళలు,యువతుల రక్షణకు అవగాహన కల్పిస్తామన్నారు. తిరుచానూరు ఎస్ఐగా సుమతి గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, శ్రీనివాసులు, చంద్రగిరి డిఎస్పీ ప్రసాద్,సిఐ సునీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎస్‌పిఎంవివి విద్యాసంస్థ పారదర్శకత

### అత్యుత్తమ విధానాల అమలులో అత్యున్నత స్థాయి

**యూనివర్సిటీ(తిరుపతి),ఏప్రిల్ 9ప్రభాతవార్త:**



పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ (ఐఎస్ఓ) గుర్తింపును సాధించింది. ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. నాణ్యమైన విద్య, సమర్థవంతమైన పరిపాలన, నిరంతర అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న నిబద్ధతకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ నిదర్శనమని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ వెన్నం తెలిపారు. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య రెండురోజులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, నూతన ధృవీకరణ పత్రాలను విశ్వవిద్యాలయ అధికారులకు అందజేశారు. విశ్వవిద్యాలయ పురోగతిపై ఆయన స్పందిస్తూ, విద్యాసంస్థ పారదర్శకత , అత్యుత్తమ విధానాల అమలులో అత్యున్నత స్థాయి నిబద్ధతను ప్రదర్శించిందని కొనియాడారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ ఈ సాధన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సర్టిఫికేషన్ అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, సమ్మిళితత్వం ,విద్యాపరమైన విశిష్టత కోసం వర్సిటీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష మాట్లాడుతూ ఐఎస్ఓ ధృవీకరణ అనేది విశ్వవిద్యాలయం యొక్క విద్యా, పరిపాలనా ప్రక్రియల్లో నాణ్యత, పారదర్శకత ,నిరంతర మెరుగుదలకు లభించిన గుర్తింపు అని తెలిపారు. విద్య ద్వారా మహిళా సాధికారతకు నిరంతరం కట్టుబడి ఉందని డైరెక్టర్ ఐక్యూఎసి ఆచార్య టి.త్రిపురసుందరి పేర్కొన్నారు.

## సంఘాల బలోపేతానికి వార్షిక రుణ జీవనోపాధి ప్రణాళిక

### -డిఆర్‌డిఏ పిడి శోభన్ బాబు

**తిరుపతిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**




2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి...సంఘాల బలోపేతం, సభ్యుల జవనోపాధి అభివృద్ధి లక్ష్యంగా వార్షిక రుణ జీవనోపాధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ సమావేశ మందిరములో ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్‌బాబు మాట్లాడుతూ సంఘాలు గ్రామ సమాఖ్యలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి ప్రతి కుటుంబం అవసరాలను ముందుగానే అంచనా వేసి, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. సభ్యులు ఏ నెలలో ఎంత మొత్తంలో రుణం కుటుంబ సభ్యులతో చర్చించి, స్పష్టమైన ప్రణాళిక రూపొందించాల్సిన అవసరానికి ఆయన వివరించారు. మండల స్థాయిలో సంఘ మిత్రలు, ఈ-నారీలు, సిఆర్‌సిలకు ఈ నెల 13వ తేదీ నుంచి 30వ తేదీ లోపు సర్వేను ఖచ్చితమైన సమాచారంతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా సభ్యుల అవసరాలకు అనుగుణంగా రుణాలు అందించే విధంగా బ్యాంకులతో సమన్వయం మెరుగుపడుతుందని తెలిపారు. సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, కుటుంబ అవసరాలు, జీవనోపాధి కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుని కుటుంబ అవసరాలు, జీవనోపాధి కార్యకలాపాల కోసం అవసరమైన మొత్తాన్ని సర్వే డేటాగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శర్మ, కెనరా బ్యాంకు ఆర్ఓ శేఖర్ గౌడ్, ఏపిజిపి ఆర్ఎం మేనేజర్ ప్రభావతి, తిరుపతిరూరల్ ఏపిఎం పత్తిపాటి నాగేశ్వరరావు, డిపిఎంలు పాల్గొన్నారు.

## పోషకార లోపం లేని భారతే లక్ష్యం కావాలి : ఎంపీడీవో

**సత్యవేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



పోషకాహార లోపం లేని భారతే లక్ష్యం కావాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడాపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బలవర్ధకమైన పోషకాహారాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపరచుకోవచ్చన్నారు. పైగా పోషకాహార అలవాట్లను మెరుగుపరచుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పోషణ్ పక్వాడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి క్రిస్టల్ దాస్ మాట్లాడుతూ చిన్న పిల్లల ఎదుగుదల్లో వయసుకు తగ్గట్టు బరువు ఉండాలన్నారు. ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీకేంద్రాన్ని పోషకాహార క్లినిక్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. 0-6 సంవత్సరాల పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య స్థితిని పెంపొందించడంపై దృష్టి సారిస్తుందన్నారు. అనంతరం పోషణ్ పక్వాడాకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవి, ఉష, దాసుకుప్పం పీహెచ్‌సీ ఎంపీహెచ్ ఈవో సుబ్రహ్మణ్యం, చిన్న పాండూరు పీహెచ్‌సీ రవీంద్రనాథ్, టాటా ట్రస్టు ప్రతినిధి కృష్ణవేణి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చెంచులక్ష్మి, శిల్ప, జ్యోతి, యమున, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నాం

## తహసీల్దార్ శివప్రసాద్‌కి ఘన సన్మానం

**సత్యవేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



సత్యవేడు నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్‌ని పలువురు టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శివకుమార్ నాయుడు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నేతలు తహసీల్దార్ శివప్రసాద్‌ని కలసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. సత్యవేడు పట్టణంలో ఎన్‌టీఆర్ విగ్రహ స్థాపన కోసం పార్టీకార్యాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు శివకుమార్‌నాయుడు విన్నవించారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివయ్య, జడేరి బాబు, మురళి(చికెన్ చిన్న), సునీల్‌జైన్, తులసిరామ్, పృథ్వీరాజ్,కోనయ్య, డేవిడ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**




పుత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. గురువారం పుత్తూరు రూరల్ మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఆయన పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన భూముల రీ సర్వే తప్పులతడకగా వుందన్నారు. ఒకరి భూమి మరొకరిపైన, భూమి విస్తీర్ణంలో తేడాలు రావడంతో ప్రజలు ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. రెవెన్యూ శాఖలో జరిగిన తప్పులను ప్రస్తుతం ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. అందులో భాగంగా గత ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోతో ఇచ్చిన పాస్ పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇచ్చిన హామీని ఆర్థిక లోటు వున్నప్పటికీ నెరవేర్చామన్నారు. చేనేత కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశ్యంతో వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల చేనేతకు నానాటికీ ప్రజాదరణ పెరుగుతోందన్నారు. అనంతరం 48 మంది లబ్దిదారులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చడంతో స్థానిక చేనేత కుటుంబాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేను గజమాల, దుశ్శాలువాతో సత్కరించారు. తర్వాత పుత్తూరు పట్టణంలోని ఎస్సీ, బిసి బాలికల హాస్టల్‌ను ఎమ్మెల్యే సందర్శించి ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. హాస్టల్‌లో వుంటున్న బాలికల బాగోగులను వార్డన్‌లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య, తహశీల్దారు వెంకటేశ్వర్లు, తడుకు సింగిల్ విండో ఛైర్మన్ కరుణ యాదవ్, స్థానిక నాయకులు చలపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీకాళహస్తీశ్వరుని హుండీ ఆదాయం రూ.2.31కోట్లు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని హుండీ రాబడి ఏ నెలకా నెల పెరుగుతుంది. భక్తులు హుండీల్లో సమర్పిస్తున్న కానుకలు పెరుగుతుండటంతో అభివృద్ధి కార్యక్రమాలకు అవకాశం లభిస్తుంది. 36 రోజుల్లో ఆలయంలోని స్వామి అమ్మవార్ల హుండీలతో పాటు పరివార దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో సమర్పించిన కానుకలను ఆలయ ఇఒ బికె వెంకటేశులు అధ్వర్యంలో లెక్కించగా కరెన్సి రూ. 2,22,33,446లు నాణెములు రూ.8,76,899, విదేశీ కరెన్సి 109 నోట్లు వచ్చినట్లు ఆలయ ఇఒ వెంకటేశులు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో చేపట్టిన సంస్కరణలతో ఆలయ ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయని వివరించారు. ఈ నేపధ్యంలో వేసవి కాలం ఇక్కడకు వచ్చే భక్తులకు సకల సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించుటకు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సత్వర దర్శనంతో ఉపశమనం కల్పించుటకు సూచిస్తున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు క్యూలైన్లలో ఎక్కువ సమయం ఉండకుండా దర్శనానికి పరిశీలిస్తున్నట్లు వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులకు దర్శనానికి వదలినపుడు సామాన్యభక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని హుండి రాబడి నెలకు రూ.2కోట్లు దాటుతుందని దీనిని కరూ.3కోట్లుకు పెంచాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు ఇఒ వెంకటేశు వివరించారు. హుండీల లెక్కింపుల్లో ఇఒ వెంకటేశుతో పాటుడెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, నాగరాజు,పగడాల మురళి, లక్ష్మమ్మ, శైలజ, ఆలయాధికారులు ఎఇఒలు విద్యాసాగర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి,శ్రీహరి, నాగభూషణం తదితరులు పర్యవేక్షించారు.




## రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

**స్వల్ప గాయాలతో బయటపడ్డ కుటుంబం**

నాగలాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: నాగలాపురం మండలం బయట కొడియంబేడు వద్ద చెన్నై-తిరుపతి జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం చెన్నై వైపు వెళుతున్న కారు, లారీ అతిక్రమించే సమయంలో ప్రమాదవశాత్తు కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతినడంతో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో లారీకి ఎలాంటి డ్యామేజీ జరగలేదు, పక్కనే ఉన్న గ్రామస్తులు స్పందించి కారులో ఉన్న వాళ్ళను బయటకు తీసి ప్రథమ చికిత్సకు నాగలాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం తెలుసుకున్న నాగలాపురం ఎస్ఐ సునీల్ హుటాహుటి స్పందించి ట్రాఫిక్‌ని నివారించారు.




























## ఎస్సీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం




రేణిగుంట ఏప్రిల్ 9 ప్రభాతవార్త: అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర షెడ్యూల్ కులముల కమిషన్ చైర్మన్ జవహర్‌కు రేణిగుంట అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. రేణిగుంట మండలం గురవరాజు పల్లె వద్ద అంబేద్కర్ భవన నిర్మాణానికి రెవెన్యూ శాఖ అధికారులు స్థలం మంజూరు చేశారని అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు నెల్లూరు సుబ్రమణ్యం వినతి పత్రంలో పొందుపరిచారు. భవన నిర్మాణానికి నిధుల కొరత వల్ల ప్రారంభించలేక పోతున్నామని తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చైర్మన్ ను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ జవహర్ సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. వినతి పత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి పురిమిట్ల కుమారి సమక్షంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నెల్లూరు సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ మురళి, సభ్యులు అత్తూరు గంగాధర్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహకారంతో అతి త్వరలో భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తామని నెల్లూరు సుబ్రహ్మణ్యం తెలిపారు.









## హెల్మెట్లు ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

రేణిగుంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ద్విచక్రాలు నడిపే వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని గాజులమండ్యం ఎస్సై హరీష అన్నారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని జి పాలెం పంచాయితీ పద్మా నగర్ సర్కిల్ వద్ద జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో పోలీసులు గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నలుపుతున్న వారికి ఫైన్ లు విధించారు. వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను వాహన చోదకుల లైసెన్సులను పరిశీలించారు. రికార్డు సరిగా, లైసెన్సులు లేని వాహన చోదకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హరీష హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు. రాత్రి మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షలు నిర్వహించారు

## మద్యం తాగి వాహనం నడిపినందుకు జైలు పాలు

రేణిగుంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మద్యం తాగి వాహనం నడిపినందుకు ముత్తుమన్ (24) కు తిరుపతి స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం న్యాయమూర్తి 21 రోజుల సాధారణ జైలు శిక్ష 10000 రూపాయల జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట అర్బన్ పోలీసులు సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ముత్తుమన్ అనే యువకుడు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ముద్దాయిని అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంతో న్యాయమూర్తి అతనికి 21 రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారు.

## మోడల్ స్కూల్, కాలేజీలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

యర్రావారిపాలెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:

యర్రావారిపాలెం మండలంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి.సరళ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులో చేరేందుకు విద్యార్థులు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డ్, ఫోటోలతో పాటు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200 రుసుముతో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 రుసుముతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ జూనియర్ కళాశాలలో చదివే బాలికలకు ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం కలదని తెలిపారు. మొదటి సంవత్సరం నుండి విద్యార్థులు నీట్, ఎంసెట్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని అన్నారు.

## సి.మల్లవరంలో పంచాయతీ స్థలాలు ఆక్రమణ

–అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం

తిరుపతిరూరల్, ఏప్రిల్09 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం సి.మల్లవరం గ్రామ పంచాయతీలో పంచాయతీకి చెందిన స్థలాలు ఆక్రమణకు గురైతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పంచామతీలోని కొంతమంది మాజీ ప్రజా ప్రతినిధుల అనుచరులు పంచాయతీకి చెందిన స్థలాలను బహిరంగంగా ఆక్రమణ చేసి, దర్జాగా పక్కా రేఖుల నిర్మాణాలు చేపట్టారన్నారు. పంచాయతీ స్థలాల్లో దర్జాగా ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందే సిసి రోడ్డుపై రేఖుల నిర్మాణం నిర్మించగా వాటర్ ట్యాంక్ దగ్గర పూర్తిస్థాయిలో నిర్మాణం చేసిన అధికారుల స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సి.మల్లవరం పంచాయతీలో స్థలాలు కబ్జాదారుల నుంచి రక్షించి, ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ఆస్తులపై జరుగుతున్న ఈ కబ్జాలను అధికారులు అడ్డుకుంటారా లేక నిర్లక్ష్యం కొనసాగిస్తారా? తెలియాల్సి ఉంది.

## పోషన్ పక్వాడ 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

పులిచెర్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పులిచెర్ల మండలంలో పులిచెర్ల పిహెచ్‌సి నందు సిడిపిఓ వాణి శ్రీ దేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోషణ పక్వాడ కార్యక్రమానికి గర్బవతులు వారి భర్తలు, ఏఎన్ఎంలు, ఆశా, ఏడబ్ల్యూడబ్లూలు గర్భధారణ మొదలు బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే అంత వరకు ఉన్న కాల వ్యవధిని 1000 రోజుల గా పరిగణిస్తారని తెలియజేసారు. గర్బవతులు తీసుకోవలసిన పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్య తనిఖీల చేసుకుంటే సుఖవంతమైన డెలివరీ జరిగి ఆరోగ్యకరమైన బిడ్డ జన్మించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ వాణిశ్రీ దేవి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, మల్లీశ్వరి, పీహెచ్సీ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అపర్ణ, పిహెచ్ఎన్ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, ఎంపిహెచ్ఈఓ చంద్రయ్య, ఎంపిహెచ్ఎస్ పురుషోత్తం, ఏఎన్ఎంలు, ఆశాలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలను ప్రోత్సహిస్తు మేము సైతం అంటున్న దాతలు



పులిచెర్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న ఆరోగ్య సేవల పట్ల సంతృప్తి చెంది, సిబ్బందిని ప్రోత్సహిస్తు త్వరలో ప్రారంభం కానున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల మెరుగైన వైద్య సేవల కొరకు ఎర్రపాపిరెడ్డి గారి పల్లె వాస్తువ్యులు మూరే శ్రీనా ధరెడ్డి సుమారు 45 వేల రూపాయలు విలువైన రెండు పెద్ద ఆక్సిజన్ సిలండర్లు, సంబంధిత పరికరాలు అందజేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇంకా అరవవాండ్ల పల్లె వాస్తువ్యులు సూరినేని సుబ్రమణ్యం నాయుడు సుమారు 25 వేల రూపాయలు విలువైన రెండు పేషంట్ మానిటర్లు, ఆసు పత్రి అభివృద్ధి కొరకు శ్రీనివాసులు 25 వేల రూపాయలు, కొత్తపేట నివాసి రాజానాయుడు వారి ధర్మపత్ని కీర్తిశేషురాలు రెడ్డెమ్మ గారి జ్ఞాపకార్థం 13 వేల రూపాయలు, గడ్డం వారి పల్లె వాస్తువ్యులు సుధాకర్ రెడ్డి పది వేల రూపాయలు, యల్లంపల్లె నివాసి మర్రిపాడు చౌడప్ప వెయ్యి రూపాయలు అందజేసినట్లు తెలిపారు.వైద్యురాలు డాక్టర్ అపర్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య విస్తర ణాధికారిచంద్రయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రమీల, పురుషోత్తం మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రెండవ రోజు నిరసన

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, వైద్య విద్య ఆరోగ్యశాఖలో రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన, నినాదాలతో దశల వారి పోరాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ రెండవ రోజు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైయ్యారు. 10వ శుక్రవారం నుండి 11వ తేది శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు, నిరసన కార్యక్రమాలు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రధాన వైద్యశాలలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఈఎస్ఐ ఆసుపత్రి నందు జరుగు ఆందోళన నిరసన కార్యక్రమాల్లో వైద్య ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దసల వారి రెండవ రోజు నినాదాలతో నిరసనలను, ప్రభుత్వానికి తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్య సిబ్బంది, పరిపాలన సిబ్బంది, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు నాయుడు, తిరుపతి జిల్లా సెక్రెటరీ కేసి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా అధ్యక్షులు వీర కిరణ్, ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో నాయకులు ముని కేశవులు, ఎం శ్రీనివాసులు, రేణుక, శాంత కుమార్, నాగరాజు, వాణి, గాయత్రి, శ్రీదే వి, కిరణ్, రాజ్యలక్ష్మి, ఆస్థానబేగం, దేవేంద్ర వర్మ, వినోద్, లోకేష్‌నాయుడు తదుతరులు పాల్గొన్నారు.

## శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న నయనతార



తిరుచానూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త

గురువారం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని నయనతార మరియు పలువురు సినీ తారలు దర్శించు కున్నారు.ఆలయ సూపరిండెంట్ రమేష్ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు.

## ముత్యాలమ్మ అమ్మవారి గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జరుగుతున్న జాతర సందర్భంగా గురువారం రాత్రి కన్నుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు. గ్రామోత్సవం ముత్యాలమ్మగుడి నుంచి ప్రారంభమై నగరివీధి, బజారు వీది, తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా సాగింది.ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు. మేళతాళాలు,తప్పెట్ల, పంజజోళ్ళ మోతతో గ్రామోత్సవం సాగింది, నాలుగుమాడావీధుల్లో ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

## మే 9న ఐసర్‌లో సింపోసియం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండలం లో ఏర్పాటు చేసిన తిరుపతి ఐసర్‌లో మే 9 నుంచి 10 వరకు ఇండియన్ సింపోసియం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సింపోసియం అడ్వాన్సు కెమికల్ సైన్స్ మీద ఉంటుందని వివరించారు. ఈ సింపోసియన్‌ను అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల పర్యవేక్షణలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సింపోయంలో పాల్గొనే వారు ఈ నెల 15 తేది నుంచి 20లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ పీజు రూ.1,900 అని వివరించారు. శాస్త్రవేత్తలను ప్రోత్సహించుటకు ఐసర్ కొత్త కొత్త పోకడలకు స్వాగతం చెబుతున్నట్లు వివరించారు.

## విద్యాప్రకాశానంద డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్



**తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాలలో గురువారం విద్యాఆడిట్ కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహవర్మ పర్యవేక్షణలో ఆడిట్ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆదేశాలతో వారు నియమించిన ఆడిటర్లతో విద్యాఆడిట్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ వర్మ వివరించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన నిర్వహణకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు ఖర్చులకు సంబంధించి ఆడిట్‌ను నిర్వహించారు.ప్రభుత్వం ఇద్దరు అడ్వైజర్లను నియమించినట్లు వివరించారు. డాక్టర్ ఏ శ్రీలక్ష్మి, డాక్టర్ హరిప్రసాద్‌లను నామినేట్ చేసారు.ఈ సందర్భంగా లాబ్స్,రికార్డులను తనిఖీ చేసారు.అలాగే కళాశాల పరిపాలనకు సంబంధించి కొన్ని సూచనలతో పాటు సలహాలను అందించారు.sఇక కళాశాల పని తీరు,నిర్వహణపై సలహా సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసారు.కళాశాలకు ఏ గ్రేడ్ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహావర్మ, ఉప ప్రిన్సిపల్‌డాక్టర్ టి.గంగారామ్ కోఆర్డినేటర్ సి.బాపయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ సాయి వెంకటేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రచందనం కేసులో ముగ్గురికి జైలు, జరిమాన

**తొట్టంబేడు,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో 2016 జరిగిన ఎర్రచందనం కేసులో ముగ్గురు నిందితులకు ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేలు జరిమాన విదించినట్లు టూటౌన్ సిఐ నాగరాజు గురువారం తెలిపారు. జిల్లాలో ఎస్‌పి సుబ్బరాయుడు అక్రమ రవాణా అటవీ నేరాలపై నిఘా మరింత కఠినంగా కొనసాగిస్తున్నారు.ఈ నేపధ్యంలో కేసుల పరిష్కారంలో కకూడా చొరవ చూపుతున్నారని వివరించారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా కేసును సమర్థవంతంగా నడిపి నిందితులకు శిక్ష పడేటట్లు నిర్ణయం తీసుకున్నారని సిఐ నాగరాజు వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి టూటౌన్ పరిధిలో 2016లో ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు కీలక తీర్పు ఇచ్చినట్లు వివరించారు.ఈ కేసులో రైల్వేకోడూరు మండలం బాలపల్లి గ్రామానికి చెందిన కదడా హరిబాబు అనే బాలపల్లి బాబు(60), తిరుపతి సిరిపురం కాలనీకి చెందిన గోడింలా మల్లికార్జున్(51), తిరుపతికొర్లగుంట సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన నాగారం బాబురెడ్డి అనే బాలారెడ్డిలకు న్యాయమూర్తి ఏ.నరసింహామూర్తి ఒక్కొక్కరికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేలు జరిమాన విధించినట్లు వివరించారు.జరిమాన చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పు వెలువరించారు.ఈ కేసులో అంకిత భావంతో శ్రీకాళహస్తి డివైయస్‌పి కెఎన్ మూర్తి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.అమరనారాయణ,అప్పటి ఇన్సెపెక్టర్ డివివి వేణుగోపాల్ దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేటట్లు చేసారని సిఐ నాగరాజు వివరించారు.ఈ కార్యక్రమాల్లో హరినాద్, కోర్టు లైజనింగ్ హెడ్‌కానిస్టేబుల్ గోవిందరెడ్డి,లను ఎస్‌పి సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోండి

రోడ్ల బాగుకు అంచనాలు సిద్ధం చేయండి, ఇక అధికారులదే బాధ్యత

మండల సమావేశంలో చెంచయ్యానాయుడు

శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త



గతంలో గ్రామాల్లో సమస్యలంటే జనం సర్పంచ్‌ను ప్రశ్నించే వారు. ప్రస్తుతం సర్పంచ్‌ల పాలన ముగిసింది. అధికారుల పాలన మొదలైంది, ఏ సమస్య అయినా అధికారులతే బాధ్యత, నిర్ణయం అని గురువారం జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో తెలుగుదేశం నాయకుడు మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు అన్నారు.మండలాధ్యక్షురాలు పర్యవేక్షణలో సమావేశం జరిగింది, సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి పలు సమస్యలను వివరించారు. ఇట పిఆర్‌డి పద్మజ ఎంపిటిసిలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.సమావేశంలో మార్కెటింగ్ కమిటి చైర్మెన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రైతుల సంక్షేమానికి సంబంధించి స్పష్టంగా ఉన్నారన్నారు. కాగా పంచాయతీల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సమావేశంలో రహదారులు భవనాల శాఖకు చెందిన ఎఇఇ దుర్గేష్‌కుమార్ మాట్లాడుతూ తమ పరిధిలోని రెండు రోడ్లకు నిధులు మంజూరు అయినట్లు వివరించారు.శ్రీకాళహస్తి నుంచి దొమ్మరపాళెం వరకు రోడ్డును 15రోజుల్లో పూర్తి చేస్తామని సమావేశానికి హాజరైన ప్రతినిధులకు వివరించారు.కాగా శ్రీకాళహస్తి- వేదాం మార్గంలోని రోడ్డుకు రూ.2.4కోట్లు, మద్దిలేడు రోడ్డుకు రూ.2కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు.సమావేశంలో శాంతి దుర్గ,భువనేశ్వరి, రాఘవేంద్ర,అన్ని శాఖల అదికారులు, ఎంపిటిసిలు హాజరయ్యారు.

## జనగణన తొలిదశ శిక్షణ ప్రారంభం

తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్వతంత్రం రాకముందే 1872 లో భారతదేశం ఈ జనాభా లెక్కల కార్యక్రమాన్ని నిర్వహిం చింది. ప్రస్తుతం 16వ జనాభా గణన (2027) ప్రక్రియను జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించేందుకు తొట్టంబేడు రెవెన్యూ యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా, మొదటి దశ అయిన గృహాల జాబితా, గృహ వసతుల గణన్థపై మండలంలోని ఎనిమరేటర్స్ మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్ర మాన్ని తొట్టంబేడు మహిళా జూనియర్ కళాశాలలో తాసిల్దార్ భారతి ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు . ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మార్చి 9 నుండి 11 వరకు జరిగే ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలలో 50 మంది ఎనిమరేటర్స్ కు శిక్షణ ఉంటుందని జనగణన డేటా సేకరణపై అధికారులు పూరి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రెండవ బ్యాచ్ ఈనెల 15, 16,17,న 45 మందికీ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.జనగణన ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని, డేటా సేకరణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్క్, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు తొట్టంబేడు ఎం.ఆర్.ఓ భారతి మాట్లాడుతూబాలికల జూనియర్ కళాశాలలో జనగణన తొలి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించినటు తెలిపారు.

## ఎస్వీయూలో మహిళా హాస్టల్‌లో గందరగోళం



తిరుపతి విద్య, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మహిళా హాస్టల్ సమస్యలు తీవ్రమవుతుండగా, పరిపాలన వైఫల్యం బహిర్గతమవుతోంది. సదుపాయాల విషయంలో స్పష్టమైన వివక్ష చూపుతు న్నారంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినులు తీవ్ర ఆందోళనకు దిగారు.పురుషుల హాస్టల్‌లో ఎలాంటి గ్యాస్ కొరత లేకపోయినా, మహిళల హాస్టల్‌కే ఆ కారణం చూపుతూ మెనూను రద్దు చేయడం విద్యార్థినుల్లో ఆగ్రహాన్ని రగిలించింది. పోషకాహారం తగ్గించి అన్నం ఆధారిత వంటకాలకే పరిమితం చేయడం, భోజనం నాణ్యత పడిపోవడం పరిపాలన నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శించారు.తాగునీటి సమస్య కూడా రోజురోజుకూ విషమంగా మారిందని, కనీస అవసరమైన నీరు కూడా అందక విద్యార్థి నులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా బీఈడ్ విద్యార్థినులు ఉదయం పాఠశాలలకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ, సమయానికి ఆహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు చెలరేగిన తర్వాత మాత్రమే స్పందించిన అధికారులు మళ్లీ హామీలకే పరిమితమ య్యారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. పాత మెనూ పునరుద్ధరణ, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పినా, గత అనుభవాల దృష్ట్యా వాటి అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల హామీతో ఆందోళనను తాత్కాలికంగా విరమించిన విద్యార్థినులు, సమస్యలు పరిష్కారం కాకపోతే మళ్లీ తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటలక్ష్మి ్మ, పవిత్ర, అనితతో పాటు స్రవంతి, నవ్య తదితరులు, విద్యార్థినులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఆరేళ్ళ లోపు పిల్లల్లో మేధస్సు పెంచడం, జంక్ ఫుడ్ నివారణ

పోషకాహార లోపాన్ని నియంత్రించడమే "పోషణ్ పఖ్వాడా" లక్ష్యం

ఐసిడిఎస్ సిడిపిఓ పి.ఆర్.ప్రదీప



**చంద్రగిరి,. ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఆరేళ్ళ పిల్లల్లో మేధస్సు పెంచడం, తల్లి, పిల్లల పోషణ, జంక్ ఫుడ్ నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సిడిపిఓ పి.ఆర్.ప్రదీప అన్నారు. స్థానిక జెఆర్‌కెఆర్, భారతి నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం 9వ పోషణ్ పఖ్వాడ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 23 వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పఖ్వాడ్‌ను జన ఆందోళన (ప్రజా ఉద్యమంగా) కార్యక్రమంగా మార్చాలని అన్నారు. తల్లి-పిల్లల్లో పోషకాహార లోపాన్ని నియంత్రించడమే పోషణ్ పఖ్వాడా లక్ష్యమనే నినాదాన్ని బలంగా తీసుకెళ్ళాలని అన్నారు. 6 ఏళ్ళ లోపు చిన్నారుల పోషణ, సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహనా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధన, అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## కుప్పం బాదూరులో "హీట్ స్ట్రసోక్ బెడ్"లు ఏర్పాటు

వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి



రామచంద్రాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: కుప్పంబాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హీట్ స్ట్రోక్ బెడ్‌లు ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి తెలిపారు. గురువారం పిహెచ్‌సిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ వడదెబ్బకు గురికుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉష్ణోగ్రత తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని, వీలైనంత వరకు ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగవద్దని అన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఛాయాపురంలో శ్రీశత చండీ మహా యాగం

ఉంగరాల సుబ్రమణ్యశర్మ



రామచంద్రాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: రాయలచెరువు పేట సమీపంలోని ఛాయాపురంలో వెలసియున్న శ్రీ శనైశ్చర ఆలయ ప్రాంగణంలో మంగళవారం నుండి శ్రీశత చండీ మహాయాగం ప్రారంభమవుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మాధికారి ఉంగరాల సుబ్రమణ్యశర్మ అన్నారు. గురువారం శనైశ్చర ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 16 వరకు శ్రీశత చండీ మహాయాగం, శ్రీశత చండీ పారాయణం, చండీ మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజులు మహాగణపతి హోమం, మృత్యుంజయ హోమం, మహాసంకల్పం, ప్రాకారోత్సవం, లక్ష కుంకుమార్చన, గోపూజ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని చండీ మాత అనుగ్రహం పొందాలని కోరారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత

– నీటి భద్రతపై అవగాహన కార్యక్రమం విజయవంతం



వరదయ్యపాలెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

నీటి సంరక్షణతోనే భవిష్యత్తు సురక్షితమని, భూగర్భ జలాల పునరుద్ధరణకు సమిష్టి కృషి అవసరమని అధికారులు పిలుపునిచ్చారు. వరదయ్యపాలెం మండల సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన"నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అంశంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, నీటిపారుదల ఏఈ ఎన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ఆర్ గౌరీ, డిప్యూటీ ఎంపీడీఓ (జి ఎస్ డబ్ల్యూ) ఎన్ బసిరెడ్డి, ఏపీఓ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి బొట్టు నీరు అమూల్యమని, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతుల భవిష్యత్తు నీటి వనరులపై ఆధారపడి ఉందని, సాగునీటి సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు ప్రెసిడెంట్లు ఎన్ హేమభూషణం, రామచంద్రయ్య, గోవిందయ్య, జె ఎల్ ప్రసాద్ రెడ్డి, రమేష్ బాబు, పి సుబ్రహ్మణ్యం, టి ధనశేఖర్, పి రవి, సి మునీంద్ర, పి నాగరాజ, యూ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు లోకేష్, రాజశేఖర్, సాయి మురళి, వెంకయ్య, ఉమాదేవి, చంద్రకళ, మాధవి, ఈశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్, నరేష్ బాబు, సునీల్ కుమార్, గురవయ్య తదితరులు హాజరయ్యారు. అనంతరం సీఎల్ఎన్ పల్లి చెరువు వద్ద ఘనంగా జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వేణుగోపాల్, తరుణ్, సురేష్, విజయ్ భాస్కర్, రాజశేఖర్, నాగమణి పాల్గొని నీటి సంరక్షణకు కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి దాస్, జి సి వెంకటయ్య, పీబీ పురుషోత్తం, సి దిలీప్, శంకరయ్య, దిలీప్ కుమార్, సామ్రాజ్యం, మోహన్ దాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఏ ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సమీపంలో నిర్వహిస్తున్న స్కిమ్స్ ఎంసిఏ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఫలితాల్లో సత్తా చాటారు.ఎంసిఏ 2024-2026 బ్యాచ్‌కు సంబంధించి ఒరెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు గురువారం వెలెవడ్డాయి. ఈ ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థులు సత్ఫలితాలు సాదించారు.ఈ మేరకు గురువారం కళాశాల కరస్పాండెంట్ హరి ప్రిన్సిపల్ డాక్టర్ గీతాదేవి, హోడిలు అధ్యాపక బృందం మాట్లాడుతూ ఆది నుంచి స్కిమ్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ సత్ఫలితాలను సాధించటమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పొందుతున్నారని వివరించారు. ప్రస్తుతం విడుదలైన ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థులు 82 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ఇందులో ఏ కవిత 8.35తో ప్రథమస్థానం సాధించగా సి.చాందిని 8.28తో ద్వితీయ స్థానం,పి.దివ్య 8.24 జిపిఏతో తృతీయ స్థానం సాధించారు.విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

## 11న డయల్ యువర్ డిపోమేనేజర్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఎపియస్ ఆర్‌టిసి డిపోలో ఈ నెల 11న 'డయల్‌యువర్ డిపో మేనేజర్' కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రేవతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రయాణీకులు,భక్తులు చరవాణి 9959225673 నెంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ముఖ్యంగా ఆర్‌టిసి అందిస్తున్న సేవల్లో మార్పులు చేర్పులు ఏమైనా చేయాల్సి ఉందా? బస్టాండ్ ఆవరణలో ఉన్న సదుపాయాలు ప్రయాణీకులు కోరుకుంటున్న సమస్యలను గురించి సూచనలు సలహాలు ఇవ్వవచ్చునని తెలిపారు.డిపో ఆవరణలో భక్తులు కోరుకుంటున్న మార్పులు చేర్పులు,బస్సు సమయాలను ఇంకా ప్రత్యేకంగా వేసవిలో ఏమైనా కోరుకుంటున్నారా? అనే విషయాలను చర్చించవచ్చునని వివరించారు.

## శివయ్య సేవలో ఆర్యవైశ్య అభివృద్ధి చైర్మెన్



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహ స్తీశ్వరాలయం లో గురువారం రాష్ట్ర అర్యవైశ్య వెల్ఫేర్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ తెలుగుదేశం నాయకుడు దూండి రాకేష్ కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితుల వేదమంత్రాలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాలు,తీర్థ ప్రసాదాలు అందించారు.స్వాగతం చెప్పిన వారిలో గుర్రప్పశెట్టితో పాటు కొండసురేష్‌బాబు, డిల్లిబాబు తదితరులు స్వాగతం పలికారు

## అత్యధిక ఉష్ణోగ్రతలతో జాగ్రత్త

ఆర్‌టిసి ఉద్యోగులకు సూచనలు



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త**ఎండలు దడపుట్టిస్తున్నాయి. వాతావరణం అదుపు తప్పింది. వడగాల్పులు ఇబ్బంది పెడుతున్నాయి. కాబట్టి ఉ ద్యోగులు జాగ్రత్తగా విధి నిర్వహణలో పాల్గొనాలని గురువారం ఆర్‌టిసి డిపోలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉద్యోగులు,గ్యారేజ్ ఉద్యోగులు డ్రైవర్లు,కండక్టర్లుకు సూచనలు అందించారు. సూర్యుడు తమ ప్రతాపాన్ని చూపుతున్న తరుణంలో ముందు జాగ్రత్తలు ఎంతో అవసరం అని వివరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులకు ఓఆర్ఎస్ పాకెట్‌లను అందించి ఎలా ఉపయోగించాలో వివరించారు.ఒక పాకెట్‌ను ఒక లీటర్ నీటిలో కలిసి కొద్ది కొద్దిగా తీసుకోవాలని సూచించారు.

# అలసత్వం వీడకుంటే చర్యలు తప్పవు





చిట్వేలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు అలసత్వం వీడకుంటే చర్యలు తప్పవని శాసనసభ్యులు అరవ శ్రీధర్, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కె కె చౌదరి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభా ప్రాంగణంలో ఎంపీపీ టంగుటూరి చంద్ర అధ్యక్ష తన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథు లుగా వారు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగియడంతో, నియమింపబడ్డ ప్రత్యేక అధికారులు గ్రామ అభివృద్ధిలో చొరవ చూపాలని తెలిపారు. కె కె చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం అధికారులపై ఉంటుందని విధుల్లో అలసత్వం వీడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తదుపరి ఎంపీడీవో శ్రీనివాసులు ఆదేశాల మేరకు మినిట్స్ బుక్ లో సూచించిన విధంగా ఆరోగ్య, త్రాగునీరు, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, ఉపాధి, పంచాయతీరాజ్ , విద్యుత్, గృహ, అంగన్వాడి, విద్య, రోడ్లు భవనాలు, ఆర్ టి సి మరియు ఫారెస్ట్ శాఖల అధికారులు తమ పరిధిలోని పురోగతిని, సమస్యలను సభాముఖంగా వెల్లడించారు. అధికారులు మాట్లాడుతున్న క్రమంలో రానున్న ఎండల దృష్ట్యా ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రతి గ్రామానికి ఆర్ఓ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని, పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ అందని అర్హులైన రైతులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, సకాలంలో విద్యార్థులకు కావలసిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ఉపాధి హామీలో చేతివాటాన్ని ప్రదర్శించిన క్షేత్రస్థాయి సిబ్బందిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని, రైతులకు విద్యుత్తు ట్రాన్స్ఫారాలు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని , సమస్యలను పరిష్కరించాలని; ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రజల తరఫున ఎంపీటీసీ నానబాల నాగార్జున మరియు మిగిలిన ఎంపీటీసీలు అధికారులను ఘాటుగా ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎల్వి. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ రవికుమార్ రాజు, ఎంపిటిసి లు కృష్ణయ్య, ఈశ్వరమ్మ, సుజాత, రామలక్ష్మమ్మ, బాగ్యలక్ష్మి, సుబ్బమ్మ, అధికారులు తాసీల్దార్ స్పందనా రెడ్డి, డాక్టర్ శివప్రసాద్ గౌడ్, ఎస్ ఐ. వినోద్ కుమార్, ఏ ఈ లు గిరిధర్ రెడ్డి, సుధాకర్, ఏ ఓ. సుధాకర్, ఏ పి ఓ. నాగరాజు, ఎఫ్ ఎస్ ఓ. శ్రీనివాసులు, ఎం ఈ ఓ. ఖాజామొహిద్దిన్, ఐసిడీఎస్ సూపర్వైజర్ సురేఖ రాణి, పంచాయితి కార్యదర్సులు, వీఆర్వో లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వేసవి సెలవులపై అవగాహన కార్యక్రమం

పుల్లంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పుల్లంపేటలోని శ్రీ ప్రత్యూష హైస్కూల్లో గురువారం వేసవి సెలవులు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ధరించవలసిన తేలికపాటి గాలి ఆడే దుస్తులు, వివిధ రకాల పండ్లు, కూరగాయలు శీతల పానీయాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు ముఖ్యంగా ఎండలలో ఆడుకోవడం ఎక్కువగా దాహం అయ్యేంతవరకు ఎండలోనే ఉండటం వంటివి చేయకూడదని అప్పుడప్పుడు చల్లని మంచినీరు తాగాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ గంజి నరసింహులు వాకచర్ల రవీంద్రబాబు నూకల రాధా మహబూబి నీలవేణి నాగలక్ష్మి దివ్య రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు

పుల్లంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం ప్రభుత్వ వైద్యులు సానె శేఖర్ ఎస్ అశ్విని చంద్ర ఆధ్వర్యంలో ప్రధా నమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ ఆరోగ్య పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణకు మాతృ మరణాల రేటు తగ్గించడానికి ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమం ప్రతినెల 9వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు మండలంలోని గర్భవతులు బీపీ షుగర్ హెచ్ పి మూత్రపరీక్షలు తప్పక చేయించుకోవాలన్నారు 38 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మహేశ్వరమ్మ సుబ్బారెడ్డి మహేష్ ప్రసన్న కుమార్ స్టాఫ్ నర్స్ లు తదితరులు పాల్గొన్నారు



## అనారోగ్యంతో టిడిపి నేత ఆకస్మిక మృతి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఉంగరాల నగర్లో ఉన్న ఉంగరాల సాయి కుమార్ (33) అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు ఇటీవల జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి విస్తృతంగా సేవలు అందించారు. అదేవిధంగా శివరాత్రి సమయంలో భుజం గేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి పూజా కార్యక్రమాలను, చక్కటి సేవలను అందించి భక్తులకు ఎటువటి లోటు లేకుండా పనిచేశారని ఉంగరాల నగర్ వాసులు తెలిపారు. మంచితనంగా ఉంగరాల నగర్లో అందరితోనూ ప్రేమాభిమానాలు కలిగి ఉండేవారని ఆకస్మికంగా మృతి చెందడం బాధాకర విషయం అని ఉంగరాల నగర్ వాసులు ఆందోళన చెందారు. ఆయన మృతికి టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి, ముక్కా వరలక్ష్మి, సాయి వికాస్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కూడా సంతాపం తెలియజేశారు. ఇతని మృతితో ఉంగరాల నగర్ కన్నీటి పర్యవంతమైంది.

## నాయుడుపేటలో పెచ్చు మీరుతున్న చైన్ స్నాచర్స్ ఆగడాలు

నాయుడుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలో చైన్ స్నాచర్స్ ఆగడాలు రోజురోజుకు పెచ్చు మీరుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్లోని ఓ దుకాణం యజమాని గిరిజమ్మ మెడలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ చేసి బైక్ పై పరారయ్యారు. సేకరించిన సమాచారం మేరకు నాయుడుపేట పట్టణం శ్రీరామ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గిరిజమ్మ తన ఇంటి ముందు చిన్న అంగడి నిర్వహిస్తుంది. గుర్తు తెలియని దుండగులు మోటార్ బైక్ పై గిరిజమ్మ దుకాణం వద్దకు వచ్చి వాటర్ ప్యాకెట్ కావాలని అడిగారు. వాటర్ ప్యాకెట్లు అమ్మడం లేదని ఆమె చెప్పడంతో చాక్లెట్ కావాలని దుండగులు గిరిజమ్మను అడిగారు. ఆమె చాక్లెట్ ఇస్తుండగా ఆగంతకులు మెరుపు వేగంతో ఆమె మెడలోని నాలుగు సవర్ల బంగారు సరుడు లాక్కొని మోటార్ సైకిల్ పై పరారయ్యారు. గిరిజమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాయుడుపేట పట్టణంలో పట్టపగలు చైన్స్ స్నాచర్స్ బైక్ పై మెరుపు వేగంతో వచ్చి మహిళ మెడలో చైన్లు లాకెళ్లిపోవడంతో పట్టణంలోని మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానిక పోలీసులు పట్టణంలో పకడ్బందీగా గస్తీ నిర్వహించే చైన్ స్నాచర్స్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మన్నేముత్తేరిలో ఇంట్లో చోరీ

సూళ్లూరుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మండలం మన్నేముత్తేరి గ్రామంలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. బుధవారం గ్రామంలో పాస్టర్గా ఉన్న ఓ వ్యక్తి తన మనవడి జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు కుటుంబంతో సహ చెన్నైకి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 8 సవర్ల బంగారం, 8 లక్షల నగదును చోరీ చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే సీఐ మురళీకృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

## జలధార జల హారతిని సమర్థవంతంగా చేయండి: ఎంపీడీవో

వాకాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



నీటి వనరుల వినియోగం, భూగర్భ జలాల పెం పుదలకు జలదార జల హారతి సాగునీటి సంఘాల బాధ్యత అని ఎంపీడీవో సాయి ప్రసాద్ సాగునీటి సంఘం అధ్యక్షులకు, అధికారులకు తెలిపారు. గురు వారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో మండలం లోని సాగునీటి, చెరువు అధ్యక్షులతో, సంబంధించిన అధికా రులు, అగ్రికల్చర్ ఇబ్బందితో సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని నీటి కొరత ఉన్న గ్రామాలలో భూగర్భ జలాలు పెంపొందించుకోనుటకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మండలంలోని అధిక శాతం ఉన్న నీటిని లోతట్టు ప్రాంతాలకు వెళ్లే విధంగా అనుసంధానం చేసుకొని అవకాశముంటే చేసుకోవాల్సింది తెలిపారు. మండలంలో చెరువులు, పంట కాలువలు, వాగులు వంకలు వినియోగించుకోవాలని తెలిపారు, చూపులు చెరువు ఆయకట్టు అధ్యక్షులు తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు, సాగునీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఆదుకోండి

వాకాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



భూములు పోయిన, ఇల్లు లేకపోయినా సముద్రం చేపలు వేటకు వెళ్లేందుకు మత్స్యకారులను పూర్తి స్థాయిలో పర్మిషన్ ఇచ్చి ఆదుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, పెద్ద కాపు ఆర్కేటి మహేంద్ర తహసిల్దార్ సయుద్వీప పాలకు మత్స్యకారులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని నూక కేంద్ర నిర్మాణంలో భాగంగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, టిడిపి సీనియర్ లీడర్ పెద్దకాపు మార్కెట్ మహేంద్ర, మత్స్యకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మాట్లాడుతూ సముద్రం వేటకు వెళ్లేందుకు పూర్తిస్థాయిలో పర్మిషన్ ఇవ్వాలని కోరారు, గతంలో అనేక కంపెనీలు వచ్చిన ఇప్పటివరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలధార జలహారతి కార్యక్రమం



పెనగలూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పెనగలూరు మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు "జలధార జలహారతి" కార్యక్రమంలో భాగంగా 3రోజుల పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు నీటిసంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఔత్సహిక రైతులు మండలంలోని అన్ని చెరువులను మరియు కుంటలను పరిశీలించడం జరుగుతుంది. వర్షపు నీటిని వృధా కాకుండా ఒడిసి పట్టి చెరువులను పూర్తిగా నింపుట మరియు భూగర్భ జలాలను పెంపొందించుట . చెరువులకు నీరు వచ్చే సప్లై ఛానల్ (ఫీడర్ ఛానల్ ) లను పరిశీలించి డీ సిల్టింగ్ ఎస్టిమేషన్ లు వేయడం, చెరువు కట్టలను పరిశీలించి రిపేర్ ల కోసం ఎస్టిమేషన్లు వేయడం, కాలువలు ఆక్రమణలో ఉంటే ఆక్రమణలు తొలగించడం, మెషినరీ వర్క్స్ అవసరం అయితే ఎస్టిమేషన్లు వేసి జిల్లా కలెక్టర్కి నివేదించడం, మెషినరీ అవసరం లేనిచోట ఉపాధి కూలీ లచే పనులు చేపట్టడం, భూగర్భ జలాలు పెంచుట కొరకు ఫారం పాండ్స్, ట్రెంచెస్, ఫిష్ పాండ్స్ మరియు బోర్ వెల్స్ దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్స్ నిర్మించడం, నీరు నిల్వ అవకాశం ఉన్న చిన్న చిన్న కుంటలలో కూడా డీ సిల్టింగ్ పనులు చేపట్టడం, తద్వారా మన మండలంను సస్యాశ్యామలం చేయడం, రైతుల ఆదాయాలను పెంచడం, కరెంటు ఛార్జి లను తగ్గించడం, పశువుల మేతను పెంచడం ద్వారా పాల ఉత్పత్తి ని పెంచడం పై పనులన్నీ వంద రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేయడం. రాబోవు వర్షాలను ఒడిసి పట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరావు మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం మరియు రెవెన్యూ ఉప తాసిల్దార్ మరియు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దెబ్బ తిన్నాం.. అధికారులు న్యాయం చేయండి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి



వాకాడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గతంలో మా గుంట, బిబిఆర్, ఇటీవల ఎన్ఐఓ టి పలు కంపెనీలు వల్ల భూములు కోల్పో యి దెబ్బ తిన్నామని, వస్తున్న నౌక కేంద్ర నిర్మాణం వల్ల గ్రామ స్తులుకు నష్టపోకుండా చూడాల్సి న బాధ్యత స్థానిక అధికారులు దేనని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి హెచ్చరించారు. గురువారం వాకాడు మండలం జెమిని కొత్తపాలెం గ్రామంలోని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నౌక కేంద్రం నిర్మాణం కోసం ఇప్పటికీ కేటాయించిన వాగరు, పాతేటిపాలెం, పామాంజి, వాలమేడు, జమీన్ కొత్తపాలెం గ్రామాలలో షిప్పు యార్డ్ కోసం 2000 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని, పూర్తిస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాకాకుండా గ్రామస్తులకు, రైతులకు, మత్స్యకారులకు అన్యాయం జరిగితే రోడ్డు మీదకు వస్తామని అధికారులకు ఆయన హెచ్చరించారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ అర్హులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ మహమ్మద్ రఫీ, జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ, మండల సర్వేయర్ గోపిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఆర్కేటి మహేంద్ర, రఘు, వీఆర్వోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల విజ్ఞాన యాత్ర

వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



వెంకటగిరిలోని కృషి విజ్ఞాన కేంద్రం నందు వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యం లో రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరంని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కాంచన సూళ్లూరుపేట, తడ మండలాల్లో రైతులు సాగుచేస్తున్న పంటల గురించి వివరించి రైతులను కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ విభాగాల శాస్త్రవేత్తల సాంకేతిక పరిజ్ఞానాలను అవగాహన చేసుకొని పాటించాలని కోరారు. కే.వి.కే అధిపతి డా. బి. ప్రతాప్ మాట్లాడుతూ రైతులు వరి సాగు మాత్ర మే కాకుండా పంటల వైవిధ్యాన్ని, పంట మార్పిడిని పాటించాలని, ఉద్యాన పంటల సాగు పైన, జీవాల పెంపకం పైన, అలాగే పంట కోత అనంతరం వివిధ పంటల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే, శాస్త్రవేత్తలు డా. విజయశ్రీ, డా. తిరుపాల్, డా. నాగార్జున రెడ్డి, సూళ్లూరుపేట, తడ వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బిడ్డలకు పోషక ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలి: సిడిపివో



వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

బిడ్డలకు తప్పనిసరిగా పౌష్టికర ఆహారాన్ని అందించాలని సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. సిడిపిఓ కార్యాలయం ఆవరణలో చంటి బిడ్డల తల్లులకు, గర్భవతులకు పోషణ పక్వాడ పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ గర్భవతులు తప్పనిసరిగా పౌష్టి కర ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. చిన్నారులు కూడా ఎదుగుదలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. చిన్నారులను సెల్ఫోన్లో టీవీలకు దూరంగా ఉంచాలని తెలిపారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుశీల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వైయస్సార్ పాదయాత్రకు 23 సంవత్సరాలు

### వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి ఏప్రిల్ 9, ప్రభాతవార్త



దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు 23 సం వత్సరాలు పూర్తయిందని వైసీపీ నియోజకవర్గ సమన్వ య కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంద ర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొ న్న నేదురుమల్లి పాల్గొన్నారు. తాడేపల్లి లోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర 23 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఉన్న సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకి వింత పత్రాలు అందజేయాలని సూచించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎమ్మెల్యే వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు.

## కురుగొండలో నూతన టిడిపి కార్యాలయం ప్రారంభం







నాయుడుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో గురువారం నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని సిసి రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ కురుగొండ గ్రామం ఈశాన్యం మూల అయినందున నేను తొలిసారిగా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రచార కార్యక్రమాన్ని కురుగొండ గ్రామం నుండి మొదలు పెట్టానని ఇక్కడ నుంచే నా అభివృద్ధి అయ్యిందని అలాంటి గురుకుల గ్రామానికి ఎంతవరకైనా అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కురుగొండ అభివృద్ధి మా ధ్యేయమని డాక్టర్ అంకయ్య ఆధ్వర్యంలో గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు. కురుగొండ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్పర్సన్ డాక్టర్ అంకయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ నిలవల విజయశ్రీ ఇప్పటివరకు ఆరుసార్లు కురుకుండ గ్రామానికి విచ్చేసారని అలాగే గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ప్రస్తుతం సిసి రోడ్లు నిర్మాణానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, యువ నాయకులు పార్థసారధి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, యువ నాయకులు పార్థసారథి, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, పి. అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు, ఈశ్వర్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు

నాయుడుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డా. ప్రవీణ కుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 2025-26 సంవత్సరం గాను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులుకు దేశ రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన బహుమతులు పొందారు. ఈ విషయాలన్నీ పొందు పరుస్తూ కళాశాల విశిష్టత ను తెలియజేస్తూ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. విశేష ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను విద్యార్థులను ప్రిన్సిపల్, ప్రముఖులు ప్రశంసిస్తూ ప్రతిభ కల్పించిన విద్యార్థులకు ముఖ్యఅతిథులచే బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభను అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, కళాశాలకు గర్వకారణంగా నిలిచినా విద్యార్థులకు మరియు వారికి దిశానిర్దేశం చేసిన అధ్యాపకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సి. విజయకుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రవీణ కుమారి, ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పెసల జయరాజగోపాల్, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు కట్ట సుధాకర్ రెడ్డి, ఎం. రామచంద్ర రెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్. బాలరాజు, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హనుమంత్ రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, రోటరీ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఆసుపత్రిలో స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం

### - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కార్పొరేటర్ హాస్పటల్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జరిపారు. వెంకటగిరి పట్టణం బంగారు పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలలో అన్ని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భవతులకు ప్రతి వ్యాస్తవారం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. గుండెపోటు వచ్చిన వారికి 50 వేల రూపాయలు విలువ కలిగిన ఇంజక్షన్ కూడా ఉచితంగా ఇస్తున్నట్లు. సిబ్బంది ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట డాక్టర్ జినీత, పట్టణ టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో 36వ వార్డులు పెంపు :- ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో 25 వార్డు నుండి 36 వార్డులుగా పెరగనున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో ఆయన కమిషనర్తో వార్డుల పెంపు పై చర్చించారు. జనాభా ప్రాతిపదికన వార్డులు పెరుగుతాయని తెలిపారు. పట్టణాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కిరణ్ను ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీటి సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జలహారతి పై నేడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం

బాలాయపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర సూచన మేరకు జల హారతి కార్యక్రమం పై మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. తాసిల్దార్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, జనం వల్ల శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మండల వ్యవసాయ శాఖ అధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. హారతిపై అధికారులతో చర్చిస్తారని చెప్పారు.

## ట్రాన్స్ఫార్మర్ల చోరీ ముఠా అరెస్ట్

తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త:

మూడు సంవత్సరాలు దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతున్న దొంగలను తిరుపతి రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నలుగురు నిందితులు ఏకంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను చోరీ చేయగా ఆ సొత్తును ముగ్గురు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ వివరాలను గురువారం తిరుపతిజిల్లా క్రైమ్ విభాగం అదనపు ఎస్పీ ఎ.శ్రీనివాసులు మీడియాకు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో ఐదునుండి 10 వేల రూపాయల విలువ చేసే రాగివైర్ల కోసం సుమారు 83 లక్షల విలువైన ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టారు. పలుప్రాంతాల్లో రైతుల నుండి అందిన ఫిర్యాదులో రూరల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. చంద్రగిరి మండలం తాటికొన దోర్నకంబాలకు చెందిన పరమాల చంద్రయ్య,(45), గాలి బాలాజీ,(46), తుపాకుల పవన్ కుమార్(24 ) ,తిరుపతికి చెందిన అక్షల నాగరాజు(25) తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ట్రాన్స్ఫార్మర్ దొంగతన కేసుల్లో వీరిని అరెస్ట్ చేశారు. మూడు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుంటున్న నలుగురు నిందితు లను అరెస్ట్ చేసి,, సుమారు 59 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైర్లను దొంగిలించినట్లు విచారణలో తేలింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో ఈ కేసును చంద్రగిరి డిఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో సిఐ సురేష్ కుమార్, ఎస్ఐ భక్తవత్సలం ,హెడ్ కాని స్టేబుల్ రాజశేఖర్, వేంకటేశులు, శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి ,సిబ్బంది మహేష్, రవి ప్రకాష్ రెడ్డి, మునిర త్నం, శ్రీనివాస రావు, గిరిబాబు, సూర్యనారాయణ లను జిల్లా ఎస్పీ అభినందించి, వారికి రివార్డ్ అంద జేయనున్నట్లు ఎఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. దొంగ సొత్తును నాయుడుపేటకు చెందిన హేమంత్ తిరుపతి రూరల్ మండలంకు చెందిన శ్రీకాంత్ రెడ్డి, భవానీ నగర్కు చెందిన వల్లెమ్మ కొనుగోలు చేశారన్నారు.




జిల్లా ఎస్పీ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చంద్రగిరి డియస్పీ శ్రీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పక్కా ప్రణాళికతో దర్యాప్తు చేపట్టారు. మొత్తం 19 కేసులకు సంబంధించి 59 ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. నిందితుల వద్ద నుండి సుమారు 2.72 లక్షల విలువ గల 252 కేజీల రాగి వైర్లు, నేరానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్లు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.